www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 3 ఫిబ్రవరి 2024



తిలక్ మృతి టిడిపికి తీరని లోటు

ప్రజాశక్తి - తాళ్లపూడి

టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు రాపాక బాలగంగాధర్‌తిలక్ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు అని కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్, ద్విసభ్య కమిటీ నాయకులు జెవిఎస్.చౌదరి, కె.రామకృష్ణ తదితరులు అన్నారు. శుక్రవారం తిలక్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, ఎస్‌సి, బిసి నాయకులు పాల్గొన్నారు.

తిలక్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

కులమే కాదు...ఆస్తుల గణన కూడా?

సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కులగణన కార్యక్రమంలో కులమే కాదు, ఆస్తుల గణన కూడా చేయడంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విషయం విధితమే. కార్యక్రమ విది విధానాల పేరుతో తొలుత ప్రజాభిప్రాయం సేకరించిన విషయం విదితమే. ఆచరణలో ప్రజాభిప్రాయానికి గౌరవించిన దాఖలాలే లేవు. కేవలం యాప్ ద్వారా కులగణన సర్వేను మొక్కు బడిగా ప్రారంభించింది. అయితే కులగణనలో ఆస్తులు, వ్యక్తిగత వివరాలూ కూడా సేకరించడంతో ప్రజల నుంచి అక్కడక్కడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతి వ్యక్తి పేరు, వయసు, లింగం, భూమి(వ్యవసాయ-వ్యవసాయేతర), ఇంట్లోని పశువులు, వృత్తి, అన్నిరకాలుగా వచ్చే ఆదాయం, కులం, ఉపకులం, విద్యార్హత, నివాసం ఉండే ఇల్లు, మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, గ్యాస్ ఉందా లేదా అనే వివరాలు సేకరించారు. అద్దెకు ఉన్నవారి నంచి సైతం ఈ వివరాలన్నీ సేకరించడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో కోళ్లు, పందులు, మేకలు, గొర్రెలు వంటి పశువు లెక్క కూడా నమోదు జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆస్తి వివరాలు చెప్పడానికి ప్రజలు జంకుతున్నారు. అక్కడక్కడా క్షేత్రస్థాయి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురుస్తోంది. దీంతో సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో ఆప్షన్స్ ప్రకారం నమోదు చేస్తున్నామంటూ సమాధానం ఇస్తున్నారు.

సిబ్బందికి సర్వర్ సమస్యలు

మరోవైపు సర్వర్ కూడా మొరాయిస్తోంది. అయినప్పటికీ సెలవు రోజుల్లో సైతం నిర్వహించడంతో జిల్లాలో సుమారు 92 శాతం పూర్తయింది. ఈ నెల 4 నాటికి సర్వే పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావటంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఒత్తిడికి గురవుతున్నారు. ఒక సచివాలయ పరిధిలో ఓ కుటుంబం మ్యాపింగ్ అయి ఉంటుంది. కానీ ప్రస్తుతం వారు మరో చోటికి మారిపోయి ఉంటారు. సర్వే సమయంలో సచివాలయ ఉద్యోగులు ఇంటికి వస్తే వారు అందుబాటులో ఉండట్లేదు. దీంతో కుటుంబంలో ఒకరి వేలి ముద్రలు మాత్రమే తీసుకుంటున్నారు. ఫోన్ నెంబరుకు ఒటిపి వెళుతోంది. అయితే, ఉద్యోగులకు ఆ ఒటిపి వివరాలు చెప్పేందుకు చాలామంది వెనుకంజ వేస్తున్నారు. సర్వర్ మొరాయించడం వల్ల మూడు నాలుగు సార్లు ఒటిపి వివరాలు అడగడంతో కొందరు కసురుకుంటున్నారు. దీంతో చేసేదేమీలేక అలాంటి ఇళ్ల సర్వేను పెండింగులో ఉంచుతున్నారు. వాలంటీర్ యాప్‌లోనే కుల గణన సర్వేకు సంబంధించిన విభాగం ఉంటుంది. సర్వర్ సమస్యతో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇబ్బంది పడుతున్నారు. ఓ సర్వే పూర్తి చేయాలంటే తొలుత కుటుంబ సభ్యుడు, తర్వాత సచివాలయ ఉద్యోగి, చివర్లో వలంటీర్ వేలిముద్ర వేసి యాప్‌లోని ప్రశ్నల్ని నింపుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక చివర్లోనూ ముగ్గురు వేలిముద్రలు వేయాల్సి వస్తోంది. కార్యాలయాల పనివేళల్లో కాకుండా ఉదయం, రాత్రి మాత్రమే సర్వర్ పనిచేయడంతో ఇబ్బంది తలెత్తుతోంది. దీంతో గత కొన్ని రోజులుగా రాత్రి 8 గంటల వరకూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కులగణన సర్వే నిర్వహించడం పరపాటిగా మారింది.

రాత్రి వేళలోనూ సర్వే చేస్తున్న వాలంటీర్లు

జిల్లాలో కుల గణన సర్వే వివరాలు

మొత్తం సచివాలయాలు : 512
కుటుంబాలు : 6,54,491
సర్వే పూర్తయిన కుటుంబాలు: 57,70,93
పెండింగులో ఉన్న కుటుంబాలు: 77,398

సమావేశంలో మాట్లాడుతున్న రాజా

సిఎం పర్యటనతో పరీక్ష వాయిదా దుర్మార్గం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో సిఎం ఏ జిల్లాలో పర్యటన చేస్తే ఆ జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు ఇస్తున్నారని, సిఎం హోదాలో ఆయన పర్యటన సందర్భంగా విద్యాసంస్థలకు సెలవులు ఇప్పించి విద్యార్థుల చదువును నాశనం చేయడం సిగ్గుమాలిన పని అని, దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా అన్నారు. శనివారం ఏలూరులో సీఎం పర్యటన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్విరాన్మెంటల్ సైన్స్ పరీక్షను ఏకారణం లేకుండా పోస్టుఫోన్ చేశారన్నారు. సిఎం పర్యటన సందర్భంగా ఏలూరు జిల్లాలో అలాగే చుట్టుపక్కల ఉన్న జిల్లాల్లో పాఠశాలలకు, ఇంటర్ కళాశాలకు సెలవు ప్రకటించడం చాలా దుర్మార్గమైన పని అన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల బస్సుల కోసం సెలవు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. విద్యాసంవత్సరం చివరి దశలో ఉండగా రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులు చదువులను పణంగా పెట్టడం దారుణమన్నారు. ఇప్పటికే తూర్పుగోదావరిలో సిఎం పర్యటన సందర్భంగా మూడు సార్లు విద్యా సంస్థలకు సెలవు ఇచ్చారన్నారు. ఇప్పుడు పక్క జిల్లాలో సిఎం పర్యటన ఉండగా ఈ జిల్లాలో కూడా విద్యాసంస్థలకు సెలవులు ఇస్తున్నారన్నారు. అసలు సిఎం మీటింగులకు విద్యార్థులకు సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. రాష్ట్ర స్థాయి ఇంటర్మీడియట్ పరీక్షను సిఎం పర్యటన సందర్భంగా పోస్ట్ పోన్ చేయడం చాలా దుర్మార్గమైన పని అని అన్నారు. ఇలాంటి పనులను మానుకోవాలన్నారుసీ సామావేశంలో వి.రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా డాక్టర్ గూడూరు శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా డాక్టర్ గూడూరి శ్రీనివాసును పార్టీ అధిష్టానం నిర్ణయిచింది. పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం సాయంత్రం విడుదల చేసి ఆరో జాబితాలో గూడూరి పేరును పేర్కొంది. 2019 ఎన్నికలలో వైసిపి అభ్యర్థిగా భరత్ రామ్ పోటీచేసి విజయం సాధించారు. భరత్‌ను రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించడంతో ఎంపీ అభ్యర్థి ఎవరనేది ఉత్కంఠ నెలకొంది. ప్రముఖ సినీ దర్శకులు వివి.వినాయక్, మాజీ కార్పొరేటర్ అనసూరి పద్మలత, ప్రముఖ సినీ హీరో సుమన్ తదితరులు బరిలో నిలబడతారని ఊహాగానాలు వినిపించాయి. ప్రస్తుతం ఎంపీ భరత్‌రామ్ మంత్రాంగం ఫలించడంతో ఎంపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బిసి సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేరును అధిష్టానం ఆమోదించింది.

మహిళా సాధికారత జగన్‌కే సాధ్యం

ప్రజాశక్తి-నల్లజర్ల

మహిళా సాధికారత జగన్‌కే సాధ్యమని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. నల్లజర్లలో జడ్‌పి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో 1,621 డ్వాక్రా గ్రూపులకు చెందిన 16,208 మంది డ్వాక్రా మహిళలకు రూ.15.38 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. గత ప్రభుత్వం మహిళలను నమ్మించే మాటలు చెప్పి మోసం చేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నాలుగు దఫాలుగా రుణ మాఫీ చేశారన్నారు. మహిళల కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. బ్యాంకులకు నగదు కట్టలేక ఇబ్బందులు పడుతున్న మహిళలకు ఆసరా పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. తొలుత జగన్ చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

విద్యార్థిని అభినందిస్తున్న విసి పద్మరాజు

ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్‌లో నన్నయ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - రాజానగరం

ఛండీగఢ్ యూనివర్సిటీలో జరిగిన ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో ఇ.కోటేశ్వరరావు మూడో స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నాడని విసి కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో శుక్రవారం విసి పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు కోటేశ్వరరావును అభినందించారు. 55 కేజీల కేటగిరిలో విశ్వవిద్యాలయ విద్యార్థి కోటేశ్వరరావు బ్రాంజ్ మెడల్ సాధించారని చెప్పారు. ఇటీవల నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అర్హత సాధించిన ముగ్గురు విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారని తెలిపారు. జె.మధుబాబు నాలుగవ స్థానంలో నిలిచారని చెప్పారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీఆర్ కళాశాలలో వీరు చదువుతున్నారని తెలిపారు. వీరు అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ కె.శ్రీరమేష్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ బి.రామ్‌గోపాల్, కోచ్ టి.శ్రీఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపులి సంచారంతో భయాందోళన

ప్రజాశక్తి - గోపాలపురం, తాళ్లపూడి

పెద్దపులి సంచారంతో గోపాలపురం, తాళ్లపూడిలోని అటవీప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే పెద్దపులి తన గమ్యస్థానానికి చేరే దిశగా అడుగులు వేస్తోందని గుడ్డుగూడెం, బి.కరగపాడు గ్రామాల మధ్య ప్రస్తుతం దాని కదలికలు ఉన్నాయని రాజమహేంద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎల్.ధనరాజు తెలిపారు. శుక్రవారం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ పెద్దపులి తిరుగు ప్రయాణంలో ఉందన్నారు కరకపాడు అటవీ ప్రాంతంలో ఉన్నట్టు దాని జాడలు ద్వారా గుర్తించామన్నారు. ఈ పులి కరకపాడు అటవీ ప్రాంతం ద్వారా పాపికొండల అభయారణ్యంలోకి చేరే అవకాశం ఉందన్నారు. పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పులిజాడ కోసం సుమారు 20కు పైగా ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు, రైతులు సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత ఇంటికే పరిమితమవ్వాలన్నారు. పులి సంచారంపై సోషల్‌మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆపరేషన్‌లో ఏలూరు, జంగారెడ్డిగూడెం సబ్ డిఎఫ్‌ఒలు, పోలవరం రేంజ్ ఆఫీసర్ దావీదురాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా తాళ్లపూడి మండలం తాడిపూడి ఇసుక రీచ్ వద్ద గురువారం సాయంత్రం చిరుత పులి సంచారం వార్తలపై అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాళ్లపూడి తాడిపూడి గ్రామాల మధ్య మొక్కజొన్న తోట పరిసర ప్రాంతాల్లో పులిని చూశామని అక్కడ పనిచేసే కార్మికులు చెబుతున్నారు. అయితే అది పులా, లేదా అడవి పిల్లా అనేది తెలియదని వారంటున్నారు.

కరగపాడులో అధికారులు గుర్తించిన పులి పాదముద్రలు

పులిజాడ కోసం ఏర్పాటు చేసిన ట్రాకింగ్ కెమెరాలు

'పార్టీ విజయానికి ఐక్యంగా కృషి'

ప్రజాశక్తి - చాగల్లు

టిడిపి విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కొవ్వూరులో జరిగిన ఆత్మీయ వర్గ సమావేశంగా మార్చడం బాధాకరం, ద్విసభ్య కమిటీలోనూ ఒక వర్గానికి సపోర్ట్‌గా మాట్లాడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టానం సీటు ఎవరికిచ్చినా పార్టీని గెలిపించుకునేందుకు అందరు కృషి చేద్దామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నేలటూరు సర్పంచ్ యడ్లపల్లి ఉమారజిని, మల్లవరం సర్పంచ్ కోడూరి సుభాషిణి, మార్కొండపాడు సర్పంచ్ కండ్రిక లక్ష్మీశివపోసి, ఎంపిటిసి సభ్యులు టి.గాంధీజీ, గారపాటి వెంకటనరసింమూర్తి తదితరులు పాల్గొన్నారు

చివటంలో ఫ్రైడే డ్రైడే

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం పిహెచ్‌సి, సచివాలయాల పరిధిలోని చివటంలో ఫ్రైడే డ్రైడే, వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాలను శుక్రవారం నిర్వమించారు. ఈ సందర్భంగా తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ గుడిమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. దోమ ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువని, దోమ పుట్టుకకు నీటి నిల్వలు కారణమన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వ నీటిలో మడ్ ఆయిల్‌ను వేయడం వల్ల దోమ లార్వా దశలోనే చని పోతుందన్నారు. డ్రెయిన్లలో చెత్త వేయరాదన్నారు. ఇంటి ఆవరణలో దోమ వికర్ష కాలైన పుదీనా, బంతి మొక్కలను పెంచుకోవాలని, దోమ తెరలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్.కుమారి, హెల్త్ సూపర్‌వైజర్ జున్నూరి శ్రీనివాస్, విలేజ్ హెల్త్ సెక్రెటరీ డి.సూర్యకుమారి, హెల్త్ అసిస్టెంట్స్ ఎం.శ్రీనివాస్, ఎన్.తాతాజీ, ఆశాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి

ప్రభుత్వ నిధులు ఉండగా బలవంతపు వసూళ్లు దేనికి?

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - బిక్కవోలు

సిసి రోడ్ల నిర్మాణంలో కరెంటు స్తంభాల షిఫ్టింగ్‌కు ప్రభుత్వ నిధులు ఉండగా ప్రజల నుంచి బలవంతపు వసూళ్లు చేయడం దేనికి అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. కోమరిపాలెంలో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను ఆయన శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. సిసి రోడ్డు నిర్మాణం పేరుతో ఏవిధంగానూ అడ్డులేని 150 ఏళ్ల వయస్సు కలిగిన చెట్లును ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించడం దారుణమన్నారు. సిసి రోడ్డు నిర్మాణం చేస్తామని, కరెంట్ పోల్స్ షిఫ్టింగ్ పేరుతో ఒక్కో కుటుంబం నుంచి రూ.6వేల నుంచి రూ.7వేల వరకూ వసూలు చేస్తున్నారన్నారు. ఒక ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు ఉంటే వారి నుంచి రూ.21వేల నుంచి రూ.28 వేల వరకూ ఎందుకు వసూలు చేశారో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం నుంచి రూ.33 లక్షలు మంజూరయ్యాయని, సుమారు రూ.9 లక్షలను స్థానికుల నుంచి ఎందుకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రెస్‌మీట్లు పెట్టి చంద్రబాబును విమర్శించడం కాదు ఇలాంటి అక్రమ వసూళ్లు జరక్కుండా చూడాలని హితవు పలికారు. ఆయన వెంట టిడిపి వాణిజ్య విభాగం జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి డి.వెంకటరెడ్డి, శెట్టిబలిజ సాధికార కమిటీ సభ్యులు మధు, జగన్నాథం, గణేష్, వెంకటరెడ్డి, ఆనంద్, సుబ్బారెడ్డి, శ్రీను, రమణ ఉన్నారు.

సిసి రోడ్డును పరిశీలిస్తున్న రామకృష్ణారెడ్డి

కృత్రిమ దంతాలపై జాతీయ సదస్సు

ప్రజాశక్తి - రాజానగరం

లెనోరా దంతవైద్య కళాశాలలో ఇండియన్ ప్రోస్థొడాంటిక్ సొసైటీ, కృత్రిమ దంతాల విభాగం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే 10వ రాష్ట్ర స్థాయి సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. దీనికి ముఖ్య అతిథిగా డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.సతీష్‌కుమార్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దంతాల రక్షణ, అధునాతన చికిత్స గురించి డాక్టర్ సతీష్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఇతర దేశాలలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 215 ప్రోస్థొడాంటిక్ నిపుణులు, ప్రత్యేక అనుభవం ఉన్న దంత వైద్య విద్యా బోధకులు, 65 సైంటిక్ పేపర్లు ప్యాకల్టీ మెంబర్లు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు వారి అనుభవాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కెఎల్ఆర్ గ్రూపు విద్యా సంస్థల చైర్మన్ నాగమణి, కార్యదర్శి వై.మధుసూదనరెడ్డి, రీసెర్చ్ బోర్డు చైర్మన్ డాక్టర్ కె.మహేంద్రనాథరెడ్డి, కార్యదర్శి డాక్టర్ జంగాల హరి, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ బి.లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సురేష్ సజ్జన్, కార్యదర్శి డాక్టర్ శేషారెడ్డి, ప్రిన్సిపల్స్ డాక్టర్ విశ్వప్రకాష్‌శెట్టి, టిఎస్‌వి.సత్యానారాయణ, డాక్టర్ సుధీర్ కొండక తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

వాసుపై విజయం సాధించగలవా?

ఎంపీ భరత్‌కు మాజీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి సవాల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎంపీ భరత్‌రామ్‌కు దమ్ముంటే తన కుమారుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై పోటీ చేసి గెలిచి చూపించాలని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు సవాల్ విసిరారు. ప్రెస్‌క్లబ్‌లో జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఓటమిని చవిచూడబోతున్న ఎంపీ మార్గాని భరత్‌కు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఆయన ఒకసారి మానసిక వైద్యులు వద్ద చూపించుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. పోలవరాన్ని టిడిపి హయాంలో 80 శాతం పూర్తి చేస్తే ఈ ఐదేళ్లల్లో జగన్ ప్రభుత్వం పోలవరం కోసం చేసింది శూన్యమన్నారు. నిర్వాసితులకు కనీసం ప్యాకేజీ కూడా ఇవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వేదిక కూల్చడంతో ప్రారంభించిన వైసిపి పాలన నేటికీ కూల్చివేతలతోనే సాగుతోందన్నారు. ఆవ భూముల విషయంలో ప్రజా ధనాన్ని, అమాయక రైతులను ఎంపీ దోచుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై స్థానిక రైతులతో కలిసి తాము హై కోర్టులో పిల్ వేసినట్టు తెలిపారు. ఇసుక ర్యాంపుల ద్వారా భరత్ రామ్ భారీగా అవినీతి చేస్తున్నారని ఆరోపించారు. అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కష్టపడి సంపాదించిన డబ్బుతో పార్టీని నడిపిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు వ్యక్తిగతంగా వెళితే తామూ వ్యక్తిగతంగానే వెళ్తామన్నారు. ఎంపీ జీవితమంతా అవినీతి మయమేనని ఆరోపించారు. పవన్ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధ, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతలపాటి కృష్ణ, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతి సుందరి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అదిరెడ్డి అప్పారావు

విద్యతోనే ఉత్తమ సమాజం

ప్రజాశక్తి - దేవరపల్లి

విద్యా వంతులతోనే ఉత్మ సమాజం ఏర్పడుతుందని మానవత సంస్థ రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ అన్నారు. పల్లంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం హెచ్ఎం వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాని సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యేయమన్నారు. సమాజంలోని పేదరికం, అసమానతలు, రుగ్మతలు తొలగిపోయి ఉత్తమ సమాజం కోసం తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవత కన్వీనర్, తణుకు ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బోయపాటి రామలక్ష్మి విద్యార్థులకు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్, సర్టిఫికెట్స్, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ మండల ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్‌చంద్రబోస్, డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ, నల్లమాటి లలిత, టీచర్లు పాల్గొన్నారు.

ఎలుకల మందు పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చంద్రవరం ఆర్‌బికె వద్ద శుక్రవారం సర్పంచ్ మద్దిపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎఒ కె.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకలు నిర్మూలనలో భాగంగా ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఎఒ మాట్లాడుతూ రైతులు మందు కలిపేటప్పుడు గ్లౌజులు వేసుకోవాలని లేదా కర్రతో కలపాలని సూచించారు. ఐదు కేజీలు నూకలు100 గ్రాములు నూనె లేదా నెయ్యి, 100 గ్రాములు మందు కలిపి రైతులందరూ సమూహికంగా ఒకేరోజు ఎర పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒఇ లక్ష్మీప్రసన్న, కె.అనూష, ఎన్.శ్రీనివాస్ రైతులు మద్దిపాటి హనుమంతరావు, కంటమనేని వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

దొంగతనం కేసులో ఒక వ్యక్తికి కోర్టు సంవత్సరం జైలు శిక్ష విధించినట్టు కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు శుక్రవారం తెలిపారు. శ్రీరాంపురంలో గతంలో దుర్గమ్మ ఆలయంలో ఆభరణాల చోరీ కేసులో అప్పటి ఎస్ఐ రామలింగేశ్వర రావు కేసు నమోదు చేశారని తెలిపారు. విచారణ చేపట్టి నిందితుడు రవి ప్రసాద్‌ను అరెస్టు చేశారని తెలిపారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో పిఠాపురం కోర్ట్ మెజిస్ట్రేట్ ఎం.సుధారాణి ముద్దాయి రవికి సంవత్సరం పాటు జైలు శిక్ష విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

పోస్టల్ ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇండియా పోస్ట్ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఆధ్వర్యంలో గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీ కింద ప్రమాద బీమా పరిహారం రూ.10 లక్షలను బాధిత కుటుంబానికి అందించారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ పి.కోమల్‌కుమార్ మాట్లాడారు. వార్షిక ప్రీమియం రూ.399తో రూ.10 లక్షల ప్రమాద బీమా పరిహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఫ్లెక్స్ బ్యానర్ కార్మికుడు సోమాల వీరబాబు ప్రమాదవశాత్తు మరణించడంతో నామినీ అయిన అతని భార్య ఆదిలక్ష్మికి టాటా ఎఐజి వారు ప్రమాద బీమా సొమ్ము అందించారన్నారు. ఈ బీమా సౌకర్యాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మండేలా శ్రీరామ్మూర్తి, ఫ్లెక్స్ మౌంటర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు టి.శ్రీనివాస్ యాదవ్, రాజమండ్రి ఈస్ట్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ గంటి రామకృష్ణ, వెస్ట్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎన్‌సిహెచ్‌వి.రాజేష్, ఇండియా పోస్ట్ చెల్లింపుల బ్యాంక్ మేనేజర్ రాజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ కోమల్‌కుమార్

గోకవరం ఎంపిడిఒగా వసంత

ప్రజాశక్తి - గోకవరం

గోకవరం ఎంపిడిఒగా కె.వసంత శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోకవరం మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎం.రాజేశ్వరరావు, ఎఒ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వసంత విశాఖ జిల్లా పెందుర్తి మండలం ఎంపిడిఒగా పని చేస్తూ బదిలీపై గోకవరం మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

యానాం వార్తలు

ధర్నాలో ప్రసంగిస్తున్న మల్లాడి కృష్ణారావు

ఒఎన్‌జిసి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలోని 13 గ్రామాల మత్స్యకారులకు ఒఎన్జిసి సంస్థ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక గిరియంపేట గ్రాంట్ రోడ్‌లో ఒఎన్‌జిసి గేట్ వద్ద మత్స్యకారుల మహా ధర్నానులో ఆయన మాట్లాడారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ఆధారంగా 5,462 మంది లబ్ధిదారులకు ప్రతి ఒక మత్స్యకారుడికి రూ.11,500 జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 24 నెలలుగా నష్టపరిహారం చెల్లించకుండా కథలు చెప్తున్నారని, లబ్ధిదారులకు వెంటనే పరిహారం అందజేయాలన్నారు. గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పోరేషన్ కంపెనీని ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పోరేషన్ కంపెనీలో విలీనం జరిగిన తరువాత జిఎస్‌పిసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవలసిన భాధ్యత ఒఎన్‌జిసిపై ఉందని కానీ కంపెనీ నష్టాలలో ఉందని కుంటిసాకులు చెప్పి తప్పించుకునేందుకు ఒఎన్‌జిసి ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. గతంలో తాను చేసిన పోరాటం వల్లనే ఆయిల్ కంపెనీలు దిగివచ్చి పరిహారం ఇచ్చేందుకు హామీ ఇచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆయా గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్

పిఎసి సమావేశంలో ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో శుక్రవారం జరిగిన ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని మాట్లాడారు. యానాం నియోజకవర్గ పరిధిలోని దొమ్మేటిపేట ఇండస్ట్రియల్ కాలనీలో పాత ఇనుమును కరిగించే కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యం విద్యుత్ వాడకంలో అక్రమాలకు పాల్పడటంతో ప్రభుత్వానికి సుమారు రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఎంఎల్ఎ అశోక్ పేర్కొన్నారు. యానాంలో జరిగిన ప్రజాపనులకు సంబంధించి ఆడిట్ జరిగిందని, దానిలో భాగంగా కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్స్ ఫ్యాక్టరీ చేసిన విద్యుత్ అక్రమాల వల్ల ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రస్తుతం దానిని మూసివేసినప్పటికీ అప్పటికే ఆ సంస్థ రూ.కోట్లాది మేర విద్యుత్‌ను అక్రమమార్గంలో వినియోగించిందన్నారు. సంబంధిత సంస్థపై కేసు నమోదు చేసినప్పటికి ఆ సంస్థ కోర్టు నుంచి స్టే తెచ్చుకోవడం వల్ల వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆడిట్ అధికారులు తెలిపారన్నారు. ఈ కంపెనీయే కాకుండా మరో రెండు కంపెనీలు సైతం ఇదే పరిస్థితిల్లో ఉన్నాయన్నారు.

ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - యానాం

యానాం యునైటెడ్ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షునిగా తోట వెంకన్న, అధ్యక్షునిగా కారుమూరి పవన్, ఉపాధ్యక్షునిగా బొంతు సత్యశ్రీనివాస్, ఎండీ హబీబున్నీసా, ప్రధాన కార్యదర్శిగా దాసరి కల్యాణ్ బాబు, కార్యదర్శిగా ఎన్‌విఎస్ రత్ననాయుడు, కోశాధికారిగా హెచ్‌ఎమ్మెస్ సుబ్రహ్మణ్యం, పువ్వల జయపాల్, అరదాడి విజయలక్ష్మి, పితాని రామచంద్రరావు, కాలాడి గౌరీశంకర్, సాజిదా భాను, గీదా వివి.సత్యనారాయణ, బిహెచ్.ఫణిభాను, పాము నూకాంబరం, కనకాల భద్రం, మెండా శ్రీలక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎఒ మునిస్వామిని, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్‌ను కలిసి దుశాలువాతో సత్కరించారు.

క్రైస్తవ ఆస్తులను పరిరక్షించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

క్రైస్తవ ఆస్తులను పరిరక్షించేందుకు ఐక్యంగా కృషి చేయాలని కన్వీనర్ జి.డేవిడ్‌నెల్సన్‌బాబు అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1852లో బాలికల విద్యా నిమిత్తం స్థాపించిన షాడే బాలికల పాఠశాలను లూథరన్ సంఘం అధికారులు 2011లో అక్రమంగా కూల్చేశారని విచారణ వ్యక్తం చేశారు. 2017లో దీనిపై ఆందోళన చేపట్టామన్నారు. 20 సెప్టెంబర్ 2017లో అక్రమ లీజును రద్దు చేశారని తెలిపారు దీనిపై గుంటూరు, రాజమండ్రి కోర్టులో కేసులు నడుస్తున్నాయన్నారు. ఒక క్రిమినల్ కేసు కూడా ఉందన్నారు. ఇటీవల స్థానిక కిమ్స్ బొల్లినేని హాస్పిటల్‌కి చెందిన వ్యక్తులు కొందరు అక్రమంగా షాడే గర్ల్స్ స్కూల్ క్యాంపస్‌లో చొరబడి నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా రిజిస్ట్రార్ తగు చర్యలు తీసుకొని ఈ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరారు. లేకుంటే రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు.

రైతులకు అండగా ఆర్‌బికెలు

ప్రజాశక్తి - కడియం

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న మంత్రి వేణు

ఆర్‌బికెలు రైతులకు అండగా నిలుస్తున్నాయని మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. దుళ్ల గ్రామంలో రూ.25లక్షలతో నిర్మించిన సచివాలయ అదనపు భవనం, రూ.22 లక్షలతో నిర్మించిన ఆర్‌బికె కేంద్ర, రూ.16 లక్షలతో నిర్మించిన డ్రెయినేజీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు రైతులు పాలిట దేవాలయాలుగా నిలిచాయన్నారు. గ్రామాల్లో రైతులు వద్దకు సేవలందించే నిమిత్తం ఆర్‌బికెలను వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఎంపిటిసి సభ్యులు కట్టుంగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

రక్షణ సేవాసమితి గోపాలపురం మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురికి సాయం అందించారు. కాలిగాయంతో బాధపడుతున్న వై.కిషోర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2వేల విలువగల నిత్యావసర వస్తువులు అందించారు. అలాగే సిహెచ్.సుబ్బారావుకు బియ్యం, కిరాణా సరుకులు అదించారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేవా సమితి అధ్యక్షులు జి.ఎలీషా, గౌరవాధ్యక్షులు బి.సాలెంరాజు, సెక్రటరీ టి.ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

బల్లిపాడు ఇసుక ర్యాంపు పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం బల్లిపాడు ఇసుక ర్యాంపును కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శుక్రవారం పరిశీలించారు. ఓపెన్ ఇసుక రీచ్‌ల్లో తవ్వుతున్న ఇసుక పరిమాణాన్ని పెంచడానికి అవకాశాలు ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఇరిగేషన్ అధికారులు, మండల సర్వేయర్ వీరాస్వామి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

50 మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన బిసి సదస్సులో ప్రముఖ వ్యాపారవేత్త ఉడతా వీరేంద్రతో పాటు వార్డు సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు 50 మంది టిడిపిలో చేరారు. నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిసిలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నాయకులు, కార్యకర్తలు

సరైన ఆధారాలు చూపకుంటే సీజ్ చేస్తాం

ప్రజాశక్తి-కడియం

నగదు, మద్యం, నగలు, ఇతర సరుకులకు సంబంధించి సరైన పత్రాలు, ఆధారాలు చూపాలని, లేకుంటే సీజ్ చేస్తామని కడియం సిఐ బి.తులసీధర్ హెచ్చరించారు. త్వరలో జరగబోయే ఎన్నికలు సందర్భంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు కసరత్తు మొదలెట్టింది. ఎన్నికల నియమావళి అమల్లోకి రాకపోయినా లెక్కాపత్రం (ఆధారాలు) లేని నగదు, అక్రమ మద్యం రవాణాపై పోలీసు శాఖ దృష్టి సారించింది. ఆకస్మిక తనిఖీలు దాడులు చేపడుతూ నిఘాను పటిష్టం చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం సౌత్ జోన్ డిఎస్పి కె శ్రీనివాసులు పర్యవేక్షణలో కడియం సిఐ బి తులసీదర్, ఎస్సై అశ్ఫాక్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా ముఖద్వారమైన కడియం మండలం పొట్టిలంక 216వ నెంబర్ జాతీయ రహదారిపై తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. సిఐ మాట్లాడుతూ అక్రమంగా మద్యం, నగదు రవాణా జరగకుండా పోలీసు శాఖ చెక్పోస్టుల ఏర్పాటుపై దృష్టి సాధించామన్నారు.పలు రహదారులపై ఉదయం, సాయంత్రం రద్దీ ప్రాంతాలు సహా వాహనాలను పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. అనుమానాస్పదంగా సంచరించినా, వ్యవహరించినా విచారిస్తామని, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని పోలీస్ శాఖకు అందరూ సహకరించాలని సిఐ అన్నారు.

సమస్యలపై మిడ్డే మీల్స్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

ధర్నా చేస్తున్న మిడ్ డే మీల్స్ వర్కర్స్

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక రామారావు పేట లోని మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా నాయకులు కరక సుబ్బలక్ష్మి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఈనాటికీ దీన్ని అమలు చేయలేదన్నారు. కార్మికులకు అవసరమైన ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం లేదన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుదల, మెనూ ఛార్జీలు పెంపుదల ప్రధాన డిమాండ్లుగా ఈ నెల 5న కాకినాడ డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగమణి, మేడిశెట్టి వెంకట కుమారి, ఎస్.రాజ్యలక్ష్మి, దుర్గ, పార్వతి, మంగామణి, శేషారత్నం, యేసురత్నం, అప్పయ్యమ్మ, గాడి సత్యవతి పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ జాతీయ పోటీలకు సాయి

ప్రజాశక్తి-పెదపూడి

మండలంలో జి.మామిడాడకు చెందిన బి.దేవేంద్ర సాయి ఫిబ్రవరి 4 నుంచి 11 వరకు ఒడిషా భువనేశ్వర్‌లో జరిగే 73వ జాతీయ స్థాయి జూనియర్స్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలుర జట్టుకు ఎంపికైనట్టు మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్‌వి.కృష్ణారెడ్డి తెలిపారు. నూజివీడులో జరిగిన 8వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుతమైన ఆటతో రాణించి జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2 పిఠాపురంలో నిర్వహించిన జాతీయ కోచింగ్ క్యాంపునకు ఎంపికై శిక్షణా శిబిరంలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడని తెలిపారు. దేవేంద్ర సాయిని మామిడాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.గౌరి శంకర్ రెడ్డి, గ్రామ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు తదితరులు అభినందనలు తెలిపారు.

సాల్ట్ భూములపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-తాళ్లరేవు

చొల్లంగి గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించిన సుమారు 4.24 ఎకరాల ప్రభుత్వం భూమిని ఇళ్ల స్థలాల కోసం కాకినాడ రూరల్ మండలానికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్‌కు టిడిపి, జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. అంతకుముందు చొల్లంగి గ్రామ ప్రజలు తలపెట్టిన రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర జనసేన పార్టీ పిఎసి సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాట్ల సుబ్బరాజు మాట్లాడారు. చొల్లంగి సాల్ట్ భూములను చొల్లంగి గ్రామ లబ్ధిదారులకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి బాబూరావు, పుణ్యమంతుల సూరిబాబు, సుంకర రామచంద్రరావు, దూడల స్వామి, గుద్దటి విజయ్, కట్టా త్రిమూర్తులు, కనకాల పెదబాబు, మందపాటి సత్యనారాయణ రాజు, సూరంపూడి కుమార్, వెలుగుబంట్ల సూరిబాబు, చొల్లంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

5 నుంచి పెన్షనర్ల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపిఆర్‌పిఎ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి నిరాహార దీక్షలు చేస్తున్నట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు తెలిపారు. శుక్రవారం యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 75 లక్షల మంది ఇపిఎఫ్ పెన్షనర్లు, రాష్ట్రంలో నాలుగున్నర లక్షల మంది పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్థానిక ఎపిఎఫ్ఒ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. 35 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.వెయ్యి కూడా పొందలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సిహెచ్.సత్యనారాయణ రాజు, రాందాస్, ఎస్.సత్యనారాయణ, ఎంవి.రాఘవులు, వీరభద్రరావు, మోహన మురళి, బాబూరావు, విశ్వనాథ్, జోగా అప్పారావు, సత్యనారాయణ, పివి.రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు త్వరగా పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కోటనందూరు

ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలకు త్వరగా పంపిణీ చేయాలని తుని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటరావు ఆదేశించారు. శుక్రవారం తుని పట్టణంలో 30 వార్డులోని సచివాలయ సిబ్బందితో తుని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్యశ్రీ కార్డు నగదును రూ.25 లక్షలకు పెంచుతూ వైద్యాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు ప్రజలకు త్వరితగతిన అందించాలని ఆదేశాల జారీ చేశారు. పారిశుధ్య పరిరక్షణకు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కార దిశగా ఉన్నతాధికారులకు నివేదికను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం గురువారం కలెక్టర్ కె.మాధవీలతకు వినతి పత్రం అందించారు. జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు, తంటి కొండకు వెళ్లే రహదారులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాల కోసం భూములు ఇచ్చిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గోకవరంలో నివాసం ఉంటున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో నాలుగు ఊర్లో ఉంటున్న జనాభా ఓట్లు గోకవరం పంచాయతీలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, మాజీ సర్పంచ్ దాసరి చినబాబు, తోట రాంజీ, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఉభయగోదావరి జిల్లాల ఎస్‌సి జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, అక్షింతల రాజా తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న తోట నరసింహం

కుట్టు మిషన్ల కోసం కష్టాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

రేషన్ కార్డు కలిగిన మహిళలకు ప్రధాన మంత్రి ఉచిత కుట్టు మిషన్లు పథకం ద్వారా ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నారనే వార్త తెలియగానే మహిళలు మీ-సేవా కేంద్రాల బాటపట్టారు. రాత్రి తొమ్మిది గంటలకూ చంటి బిడ్డలతో మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి క్యూ కట్టారు.

ఇంటి దస్తావేజు పడిపోయినది

విశాఖపట్నం జిల్లా, పాండురంగపురంలో నివసిస్తున్న లేటు కోరా భాస్కరరావు గారి భార్య కోరా సత్యవతి అనే నాకు కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట గోలివారి వీధి, డోర్ నెంబర్ 9-2-13/1 ఇంటికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్: 21/1959, ది. 5-9-2023వ తేదీన సామర్లకోటలో మా ఇంటి నుండి జిరాక్స్ కోసం వెళుతుండగా మునిసిపల్ ఆఫీస్ సమీపంలో మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కోరా సత్యవతి
W/o. భాస్కరరావు (లేటు)
C/o. కోరా సుబ్బారావు, డోర్ నెం. 9-2-13/1
గోలివారి వీధి, సామర్లకోట
కాకినాడ జిల్లా, సెల్: 7416691970

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

జర్నలిజం పట్ల ఆసక్తి, సామాజికస్పృహ ఉన్నాయా?
మీరు విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి
అయితే దరఖాస్తు పంపండి
విలేకర్లు కావలెను
దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను
◆ రాజమండ్రి సిటీ ◆ రాజమండ్రి కార్పొరేషన్ ◆ రాజమండ్రి క్రైం
◆ కోరుకొండ ◆ రంగంపేట ◆ కాకినాడ కార్పొరేషన్ ◆ కాకినాడ క్రైం
◆ కాకినాడ భానుగుడి ◆ పెద్దాపురం రూరల్ ◆ తుని ◆ తుని రూరల్
◆ తొండంగి ◆ ప్రత్తిపాడు ◆ గొల్లప్రోలు ◆ పి.గన్నవరం ◆ అల్లవరం
◆ రాయవరం ◆ కె.గంగవరం ◆ మలికిపురం ◆ సఖినేటిపల్లి ◆ అనపర్తి
◆ నిడదవోలు రూరల్
విలేకర్లకు అర్హత
ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజం పట్ల ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయాలి
prajagodavari@gmail.com
ఇంటర్వ్యూ తేదీ 4.2.2024
సంప్రదించాల్సిన నెంబర్లు 92918 01804, 94900 99169

సంక్షేమ పథకాలతో దేశవ్యాప్త గుర్తింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆసరా చెక్కు అందిస్తున్న ఎంపీ భరత్

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 21, 22, 23 వార్డులకు చందా సత్రం వద్ద, 6, 14, 15 వార్డులకు తాడితోటలోని వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద 'వైఎస్‌ఆర్ ఆసరా' 4వ విడత నిధులు విడుదల సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా పరుగులు పెడుతోందన్నారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, రైతు రుణమాఫీ చేస్తానని నమ్మించి అధికారంలోకొచ్చాక నిలువునా మోసం చేశారన్నారు. బాబు వస్తే జాబు గ్యారంటీ అని చెప్పి.. నిరుద్యోగ యువతకు ఆశ చూపి నిలువునా ముంచేశారన్నారు. కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదన్నారు. ఇది నమ్మించి మోసగించడం కాదా అని ప్రశ్నించారు. మరోసారి ఓట్ల కోసం ప్రజలను వంచించేందుకు చంద్రబాబు ప్రజల వద్దకు వస్తున్నారని, బాబు మాయమాటలు ఎవరూ నమ్మవద్దని అన్నారు. రాష్ట్రంలో 80 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ.25 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. టిడ్కో గృహ లబ్ధిదారులకు వచ్చే సోమవారం నుంచి పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీప్రియ, వార్డ్ ఇన్‌ఛార్జి ఎవి.రమణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత డ్వాక్రా మహిళలు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

NOTICE

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT : KAKINADA
I.A. 84/2023 in F.D.P. 330/2013 in O.S. 512/1993

Between :
MUMMIDI GANESH,
S/o. Nageswara Rao,
Aged 62 Years, Business,
Satya Prasanna Nagar, Kakinada.
...Petitioner / 3rd Respondent (2nd Plaintiff)
and
MUMMIDI ASHIK, S/o. Dharmayya,
Aged 33 Years, Student,
D.No. 2-46-26/269, Srividya Colony,
Kakinada (1st Petitioner) and Others
...Respondents

To,
B. Venkataramana,
S/o. Byra Satyavathi,
Aged 55 Years, D.No. 22-3-5,
Deepalavari Street, Kakinada.
(Respondent No. 31)

That as per the orders of the Hon'ble Court notice is hereby published that you shall appear before the Hon'ble Court on **29-02-2024** either in person or through your Advocate at **10-30 am on 29-02-2024** before the Hon'ble Court, If you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court.

BATCHU RAJESH
ADVOCATE
Kakinada. Dt:02-2-2024
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

In the Court of the A.D.J.F.M. Judge, Peddapuram
O.S. 3/2024

Between:
Uppalapalli Naga Trindha Rao @ Trinadh, S/o. Ramachandra Rao, aged 42 years, Hindu, Cultivation, Door No. 9-34, Narayanapuram, Vadisaleru Village, Rangampeta Mandal, Peddapuram J.C.J., East Godavari District, Aadhra No. 714039875751.
...Plaintiff/ Petitioner
AND
1. Uppalapalli Ramachandra Rao, S/o. Appa Rao, aged 67 years, Cultivation, Hindu, Door No. 9-34, Ramalayam Opposite Street, Vadisaleru Village, Rangampeta Mandal, Peddapuram J.C.J., East Godavari District, Aadhar No. 251231070677.
2. Uppalapalli Srinivasa Rao, S/o. Ramachandra Rao, Hindu, Door No. 6-342, Near Co-Operative Bank, Rangampeta, Rangampeta Mandal.

పైన తెలిపిన నెంబరు O.S. 3/2024 కేసు పెద్దాపురం A.D.J.F.M. Court లో ఫైల్ చేయడం అయినది. దీనిపై ఏవిధమైన అభ్యంతరములు గాని, ఆక్షేపణలు ఉన్న ఎడల **ది. 06-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పైన తెలిపిన కోర్టులో స్వయంగా హాజరు కాగలవారు అని కోరుచున్నాము.

S.A.L.SARASWATHI
Advocate, Peddapuram